# సర్కారు బడుల్లో ఏటా తగ్గుతున్న విద్యార్థులు

-విద్యాశాఖ అధికారుల్లో అంతర్మథనం...
-ప్రయివేటు బడులకు విద్యార్థులు...

**హైదరాబాద్ అక్టోబర్ 30, (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య ఏటా తగ్గుతున్నది. 2021-22 విద్యాసంవత్సరంలో 30,723 సర్కారు బడుల్లో 33,94,300 (49.08 శాతం) మంది విద్యార్థులు చదివారు. 2022-23 విద్యాసంవత్సరంలో 29,536 ప్రభుత్వ పాఠశాలల్లో 28,06,173 (47.57 శాతం) మంది విద్యనభ్యసించారు. అంటే 2021-22 విద్యాసంవత్సరం కంటే 2022-23 విద్యాసంవత్సరంలో 5,88,127 మంది విద్యార్థులు తగ్గారు. 2023-24 విద్యా సంవత్సరంలో 29,509 సర్కారు బడుల్లో 25,68,551 (42.51 శాతం) మంది చదివారు. 2022-23 విద్యాసంవత్సరం కంటే 2023-24 విద్యాసంవత్సరంలో 2,37,622 విద్యార్థులు తగ్గారు. ప్రస్తుత విద్యాసంవత్సరం (2024-25)లో 29,541 ప్రభుత్వ పాఠశాలల్లో 23,91,813 (40.76 శాతం) మంది విద్యార్థులు చదువుతున్నారు. గత విద్యాసంవత్సరం కంటే ప్రస్తుత విద్యాసంవత్సరంలో విద్యార్థుల సంఖ్య 1,76,738 మంది విద్యార్థులు తగ్గారు. 2021-22 విద్యాసంవత్సరంలో చదివిన విద్యార్థులను ప్రస్తుత విద్యా సంవత్సరానికి పోల్చితే 10,02,487 (8.32 శాతం) మంది తగ్గుముఖం పట్టారు. వారంతా ప్రయివేటు, కార్పొరేట్ పాఠశాలల్లో చేరుతున్నారు. 2021-22 విద్యాసంవత్సరంలో 12,360 ప్రయివేటు బడుల్లో 35,20,941 (50.92 శాతం) మంది విద్యార్థులు చదివారు. 2022-23 విద్యాసంవత్సరంలో 11,120 ప్రయివేటు స్కూళ్లలో 30,92,513 52.43 శాతం మంది విద్యనభ్యసించారు. కరోనా నేపథ్యంలో ప్రయివేటు పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గింది. 2023-24 విద్యాసంవ త్సరంలో 11,466 ప్రయివేటు స్కూళ్లలో 34,73,509 (57.49 శాతం) మంది విద్యా ర్థులు చదివారు. ప్రస్తుత విద్యాసంవత్సరం (2024-25)లో 11,890 ప్రయివేటు పాఠశాలల్లో 34,75,781 (59.24 శాతం) మంది చదువుతున్నారు. 2021-22తో ప్రస్తుత విద్యాసంవత్సరాన్ని పోల్చితే ప్రయివేటు పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య 50.92 శాతం నుంచి 59.24 శాతానికి పెరిగింది.

## కోడుమూరులో అదుపుతప్పి దుకాణాలపైకి దూసుకెళ్లిన ఆయిల్ ట్యాంకర్




**కోడుమూరు, అక్టోబర్ 30:**
కోడుమూరు పట్టణంలోని పోలీస్ స్టేషన్ ముందు ఒక ఆయిల్ ట్యాంకర్ అదుపుతప్పి పూలు, తమలపాకులు, టెంకాయల దుకాణాలపైకి దూసుకెళ్లిన ఘటన బుధవారం చోటుచేసుకుంది. ఆయిల్ దిగుమతిని పూర్తి చేసి తిరిగి వెళు న్న ఈ ట్యాంకర్ ముందుగా ఒక బైకును తప్పించబోయి దారితప్పి దుకాణాలపైకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో ఓ మహిళకు గాయాలయ్యాయి, ఆమెను వెంటనే ఆసుపత్రికి తరలించారు. దుకాణాల్లోని వస్తువులు పూర్తిగా ధ్వంసం కావడంతో దుకాణాదారులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## కల్వకుర్తి మున్సిపల్ అభివృద్ధిపై బీజేపీ నేత గుర్రాల రాంభూపాల్ రెడ్డి ఆవేదన



**కల్వకుర్తి, అక్టోబర్ 30(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
కల్వకుర్తి పట్టణ మున్సిపల్ చైర్మన్ పట్టణ మొత్తం కాకుండా కేవలం ఒకే వార్డును పట్టించుకుంటున్నారని బీజేపీ నేత గుర్రాల రాంభూపాల్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన తన వ్యాఖ్యల్లో, చైర్మన్ కల్వకుర్తి మొత్తం బాధ్యతలు నిర్వహించాల్సిన బాధ్యత ఉన్నప్పటికీ, కేవలం సంజాపూర్ వార్డుకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారని విమర్శించారు.పట్టణంలోని గుంతలు, చెత్త సమస్యలు, దోమల విస్తృతి వంటి సమస్యలపై స్పందిస్తూ, చికెన్ గున్యా, మలేరియా వంటి వ్యాధులు ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నాయని, వీటిని నివారించేందుకు ఫాగ్ మిషన్లను మరమ్మతు చేసి వినియోగించాలని సూచించారు. అలాగే, చెత్త బండ్లు తక్కువగా రావడం వల్ల ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని, మరిన్ని చెత్త బండ్లను అందుబాటులో ఉంచాలని కోరారు.రద్దీగా ఉండే ప్రధాన రహదారులను వదిలి, చిన్న సందుల్లో మాత్రమే సీసీ రోడ్లను వేస్తున్నారని, ప్రజల అవసరాలను పక్కన పెట్టి కొందరి లాభాల కోసం రోడ్లను వేస్తున్నారా అని ప్రశ్నించారు. విద్యార్థులు ఎక్కువగా తిరిగే స్కూళ్ళ పరిసర రోడ్లను వేగంగా మరమ్మత్తు చేయాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్, టీఆర్ఎస్ పార్టీల మధ్య ఆధిపత్య పోరాటం వల్ల ప్రజలకు నష్టం జరుగుతోందని, సమస్యలపై స్పందించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు.

## వెల్దండలో వాలీబాల్ ప్రీమియర్ లీగ్ పోటీలు ప్రారంభం



**వెల్దండ, అక్టోబర్ 30 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
దీపావళి పండుగను పురస్కరించుకొని వెల్దండ మండల కేంద్రంలో వాలీబాల్ ప్రీమియర్ లీగ్ పోటీలను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, నాగర్ కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ, సీఐ విష్ణువర్ధన్ రెడ్డి హాజరయ్యారు. సీఐ విష్ణువర్ధన్ రెడ్డి వాలీబాల్ ఆటను ప్రారంభించి, కొద్దిసేపు చిన్ననాటి రోజులను గుర్తు చేసుకుంటూ ఇతర అతిథులతో కలిసి వాలీబాల్ ఆడారు. ఈ పోటీలలో మొత్తం ఆరు టీములు పాల్గొన్నాయి. ప్రాథమిక రౌండ్లలో చందు టీం, ఆనంద్ టీం, నరేష్ టీం విజయం సాధించాయి. ఫైనల్ మ్యాచ్ అక్టోబర్ 31న జరగనుంది, అదే రోజున గెలుపొందిన వారికి ట్రోఫీలు అందజేయనున్నారు. ఈ కార్యక్రమానికి అన్ని విధాలుగా సహకరించిన సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటేష్ గౌడ్ కు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ ప్రజల పట్ల ఎల్లప్పుడూ ముందుంటానని మట్ట వెంకటయ్య గౌడ్ హామీ ఇచ్చారు.

## కడ్తాల్ తాసిల్దార్ ముంతాజ్ కు ఘన సన్మానం



**కడ్తాల్, అక్టోబర్ 30 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
కడ్తాల్ మండల తాసిల్దార్ ముంతాజ్ ను కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ శాలువా కప్పి సన్మానించారు.తెలంగాణ ప్రభుత్వ హయాంలో కడ్తాల్ మండల కేంద్రంలో పూర్తైన నూతన భవనంలోకి అడుగుపెట్టిన సందర్భంగా, ఎమ్మార్వో ముంతాజ్ ను శాలువా కప్పి సన్మానించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా, జెడ్పిటిసి దశరథ్ నాయక్ మాట్లాడుతూ, కడ్తాల్ మండల కేంద్రానికి నూతన తాసిల్దార్ కార్యాలయం కోసం తాను ఎంతగానో శ్రమించి, అప్పటి మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ సహకారంతో నిర్మాణ పనులు చేపట్టామన్నారు.మొత్తానికి కడ్తాల్ మండల కేంద్రంలో నూతన ఎమ్మార్వో ఆఫీస్ ప్రారంభమైనందుకు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లాలికోట భారతమ్మ, నరసింహ గౌడ్, పాండు, భిక్య తదితరులు పాల్గొన్నారు

## వంగూరులో కుల గణనపై అవగాహన సదస్సు



**వంగూరు, అక్టోబర్ 30 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
వంగూరు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో నవంబర్ 6 నుంచి ప్రారంభమయ్యే కుల గణనపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామపంచాయతీ కార్యదర్శులు, ఏమ్యూలేటర్లకు కుల గణనపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.కుల గణనలో తీసుకోవాల్సిన చర్యలు, ప్రజల వద్ద ఏ ప్రశ్నలు అడగాలి, ప్రభుత్వం అందించిన నమూనా ప్రకారం గణన వివరాలు ఎలా నమోదు చేయాలి అనే అంశాలను ఈ సదస్సులో వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయ భాస్కర్, తాసిల్దార్ చంద్రశేఖర్ పాల్గొని శిక్షణ ఇచ్చారు.

## వృద్ధ దంపతుల ఫిర్యాదు తో ఇద్దరు కుమారులపై కేసు

**వెల్దండ, అక్టోబర్ 30 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
వెల్దండ మండల పరిధిలోని అంతిరెడ్డిపల్లి గ్రామంలో చంద్రారెడ్డి మరియు కళావతమ్మ అనే వృద్ధ దంపతులు, తమను ఇబ్బందులకు గురిచేస్తున్న ఇద్దరు కుమారులపై మండల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.తండ్రికి సంబంధించిన పొలాన్ని రిజిస్టర్ చేసుకున్న కుమారులు వృద్ధాప్యంలో తమకు అండగా ఉండవలసిన సమయంలో ఇబ్బందులకు గురి చేస్తుండడంతో, చంద్రారెడ్డి దంపతులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఎస్సై కురుమూర్తి ఇద్దరు కుమారులపై కేసు నమోదు చేశారు.

## కుత్బుల్లాపూర్‌లో బస్సు బీభత్సం



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 30 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
కుత్బుల్లాపూర్‌లో షాపూర్ నగర్ చౌరస్తా వద్ద రోడ్డు దాటుతున్న జిహెచ్ఎంసి 23 సర్కిల్ ఇంచార్జ్ హరికృష్ణను ఆర్కే ట్రావెల్స్ బస్సు ఢీకొని, సాగర్ హోటల్ వరకూ ఈడ్చుకుంటూ వెళ్లింది. ఈ సంఘటన స్థానికులను కలవరపెట్టింది. బాధితుడు తీవ్ర గాయాలపాలయ్యాడు.ఈ దుర్ఘటనను నిరసిస్తూ జిహెచ్ఎంసి కార్మికులు హోటల్ వద్ద ఆందోళనకు దిగారు.

## ధర్మ సమాజ్ పార్టీ మహా సమ్మేళనానికి ప్రజా ఏక్తా పార్టీ అధ్యక్షుడు బోనాల శ్రీనివాస్ కి ఆహ్వానం



**హైదరాబాద్, అక్టోబర్ 30(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ విశారదన్ మహారాజ్ ఆదేశాల మేరకు పార్టీ మొదటి ప్లీనరీ మహా సమ్మేళనాన్ని విజయవంతం చేసేందుకు చర్యలు చేపట్టారు. ఈ సమ్మేళనానికి ప్రజా ఏక్తా పార్టీ జాతీయ అధ్యక్షుడు బోనాల శ్రీనివాస్ ని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా కన్వీనర్ జేపల్లి సైదులు మహారాజ్, హైదరాబాద్ జిల్లా కో-కన్వీనర్ హర్షవర్ధన్ మహారాజ్ పాల్గొన్నారు.

## వెల్దండ ఏఎస్ఐ పదవి విరమణ సన్మాన కార్యక్రమం



**వెల్దండ, అక్టోబర్ 30 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
వెల్దండ మండల పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐ గా పదవి విరమణ చేసిన కుమారస్వామి గారికి ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కుమారస్వామి కానిస్టేబుల్ గా ఉద్యోగంలో చేరి, క్రమశిక్షణతో తోటి ఉద్యోగస్తులను కలుపుకుపోతూ, ఉన్నతాధికారులతో కలిసిమెలిసి పనిచేస్తూ, 40 సంవత్సరాలుగా పోలీస్ శాఖలో సేవలు అందించారు. ఈ సందర్భంగా సన్మాన కార్యక్రమంలో వెల్దండ సిఐ విష్ణువర్ధన్ రెడ్డి, కల్వకుర్తి సిఐ నాగార్జున, వెల్దండ ఎస్సై కురుమూర్తి, వంగూరు ఎస్సై మహేందర్, వెల్దండ ఏఎస్ఐ జాకీ ఉల్లా, కానిస్టేబులు వెంకటేష్, చంద్రశేఖర్, సందీప్, శీను, నవీన్, శివకుమార్, నాగరాజు, శ్రీనివాస్ రెడ్డి, గోపి, హోంగార్డు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గొల్లపల్లి పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ



**జగిత్యాల, అక్టోబర్ 30 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
గొల్లపల్లి పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.పోలీస్ స్టేషన్‌లో పెట్రోల్ కార్, బ్లూ కోట్ సిబ్బంది సమర్థవంతంగా విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ రఘు చందర్, ధర్మపురి సిఐ రామ్ నరసింహ రెడ్డి, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఎస్సైలు సతీష్, ఉమసాగర్, శ్రీధర్ రెడ్డి, మహేశ్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

